మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 26-07-2025 | సంపుటి : 14 | సంచిక :50 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Saturday | 26-07-2025 | Volume :14 | Issue:50 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## బీసీలపై నిజంగా అంత ప్రేమ ఉంటే..

## బీసీని సీఎం చేయాలి: కిషన్ రెడ్డి



కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామిని కాంగ్రెస్ పార్టీ ఉల్లఘించి.. అసలు బీసీ వర్గాలకు కాకుండా ఇతర వర్గాలకు లాభం చేకూరేలా వ్యవహరిస్తోందని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. బీసీ రిజర్వేషన్లను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించకూడదని సూచించారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని ప్రకటించినా.. అమలు విషయానికి వచ్చినప్పుడు అసలు బీసీలకు కాకుండా ముస్లిం వర్గాలకు మళ్లిస్తుండటం ఆందోళన కలిగించే అంశం అన్నారు. గతంలో 4% ముస్లిం రిజర్వేషన్లను హైకోర్టు రెండు మార్లు తిరస్కరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ రిజర్వేషన్లు సుప్రీంకోర్టు స్టే ఆధారంగా అమలవుతున్నాయని చెప్పారు. ఇప్పుడు అదే రిజర్వేషన్ శాతం 10కి పెంచే ప్రయత్నం జరుగుతోందని.. ఇది సాంప్రదాయ బీసీ వర్గాలకు అన్యాయం చేసే అంశం అని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

కాంగ్రెసు ఇటీవల విడుదల చేసిన కుల గణాంకాల్లో ముస్లిం వర్గాల సంఖ్యను బలవంతంగా బీసీల్లో చేర్చి.. బీసీల శాతాన్ని 56 నుంచి 46 శాతానికి తగ్గించినట్లు ఆరోపించారు. వాస్తవాలను దాచేందుకు కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నిస్తుందని కిషన్ రెడ్డి ఆరోపించారు.

గతంలో జీహెచ్ఎంసీ

2లో

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఆర్డినెన్స్

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బీసీ వర్గాల కోసం పెంచిన రిజర్వేషన్లను అమలు చేయాలని ఆలోచిస్తోంది. ఈ దిశగా పంచాయతీరాజ్ చట్టం, 2018కి సవరణలు చేయాలని నిర్ణయించి, తగిన ఆర్డినెన్సు ముసాయిదాను సిద్ధం చేసింది. జులై 11న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయంపై నిర్ణయం తీసుకుని, ఆర్డినెన్సును గవర్నర్ ఆమోదానికి జులై 15న పంపించారు. అయితే గవర్నర్ జిష్ణదేవ్ వర్మ ఆ ఫైల్‌ను సమగ్రంగా పరిశీలించి, తనంతట తానే నిర్ణయం తీసుకోకుండా ఢిల్లీలోని అటార్నీ జనరల్‌కు న్యాయసలహా కోసం పంపించినట్లు సమాచారం.

న్యాయసలహాపై ఉత్కంఠ!




కులగణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనకు రాష్ట్రం పూర్తిగా అంకితమైంది. ఈ మేరకు ఇప్పటికే అసెంబ్లీలో రెండు బిల్లులను ఆమోదించి, అవి రాజ్యాంగ 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రాన్ని కోరింది. ఆ బిల్లులు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదానికి ఎదురుచూస్తున్నాయి. ఇంకా ఆమోదం రాకపోవడం, తిరస్కరణ కూడాకపోవడంతో ప్రభుత్వం ఆర్డినెన్సు ద్వారా ముందడుగు వేసింది.

2లో

## సీఎం రేవంత్ రెడ్డిని చూస్తే జాలేస్తుంది: కేటీఆర్

హైదరాబాద్, జులై 25: బీసీ రిజర్వేషన్ అంశంతోపాటు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ లేఖ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి స్పందించిన తీరుపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యంగ్య బాణాలు సంధించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ విలేకర్లతో మాట్లాడుతూ.. సోనియాగాంధీ రాసిన లేఖలో ఏముందో సీఎం రేవంత్ రెడ్డికి తెలియదన్నారు. కనీసం లేఖ చదివే తెలివి సైతం ఆయనకు లేదంటూ సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.సీఎం రేవంత్ రెడ్డి తనకుందంటున్న డిగ్రీ సర్టిఫికేట్.. దొంగ డిగ్రీనేమో అంటూ ఈ సందర్భంగా కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ రాసిన లేఖలో ఏముందో తెలియకుండానే సీఎం రేవంత్ మురిసిపోయాడంటూ ఎద్దేవా చేశారు. సోనియా గాంధీ తనను మెచ్చుకుంటూ ఉత్తరం రాశారని చెబుతున్నాడన్నారు. కానీ చదువు రాక సీఎం రేవంత్ రెడ్డి పరవశించి పోతున్నాడని చెప్పారు.

అయితే రేవంత్ రెడ్డి కార్యక్రమానికి రాలేక పోతున్నానని మాత్రమే సోనియా గాంధీ రాసిన లేఖలో స్పష్టం చేశారని కేటీఆర్ వివరించారు. అంతేకానీ.. సదరు లేఖలో ఒక్క మాట కూడా ప్రశంస లేదని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాలేనన్న సోనియా గాంధీ మాటలే తనకు ఆస్కార్, లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులంటూ సీఎం రేవంత్ చెప్పుకొంటున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని చూస్తే జాలేస్తుందన్నారు.తెలంగాణలో కుల



గణన అంశంపై జులై 24వ తేదీ అంటే.. గురువారం న్యూఢిల్లీలోని ఏఐసీసీ నూతన కార్యాలయం ఇందిరా భవన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ, లోక్ సభ ఎంపీలతోపాటు ఆ పార్టీ అగ్రనేతలంతా హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమానికి ఆ పార్టీ అగ్రనేత, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్మన్ సోనియా గాంధీ హాజరు కాలేదు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి సోనియా గాంధీ ప్రత్యేకంగా లేఖ రాశారు. తనకు పార్టీ అగ్రనేత సోనియాగాంధీ స్వయంగా లేఖ రాయడంపై సీఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ లేఖ తనకు నోబెల్ అవార్డుతో సమానమన్నారు. అలాగే ఈ లేఖ ఆస్కార్ అవార్డుగా అభివర్ణించారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి స్పందనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైవిధంగా స్పందించారు.

## తెలంగాణ కేబినెట్ భేటీ

# వాయిదా

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీన జరగాల్సిన కేబినెట్ భేటీ ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

ఈ ఐదుగురిలో ముగ్గురు మంత్రులు.. పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి.. ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ %వాదీజ% సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లినట్లు సమాచారం. ఈ సమావేశానికి సంబంధించి వారు కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు ఢిల్లీకి వెళ్లారు. ఇతర ఇద్దరు కీలక మంత్రులు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. పార్టీలో కీలక చర్చలు, సమావేశాల నిమిత్తం వారు అక్కడే మకాం వేసినట్లు తెలుస్తోంది. కాబట్టి, మంత్రివర్గ సమావేశం పూర్తిస్థాయి హాజరుతో నిర్వహించాలనే ఉద్దేశంతో, సీఎం రేవంత్ రెడ్డి 28వ తేదీకి మళ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చ జరిగే అవకాశముంది. ముఖ్యంగా రైతుల సమస్యలు, వానాకాలం సాగు, విద్యుత్ సరఫరా, కొత్త పాలసీలు, భూ సర్వేలు, ఋణమాఫీ తదితర అంశాలపై



నిర్ణయాలు తీసుకోనున్నారు.

## బాలలు మిస్..

### మంత్రి సీతక్క సీరియస్

హైదరాబాద్, జులై 25: సైదాబాద్ జువైనల్ హోమ్ నుంచి ఐదుగురు బాలలు తప్పించుకుపోయిన ఘటనపై మంత్రి సీతక్క సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీతక్క ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఇద్దరు సుపర్వైజర్లపై వేటు పడింది. జైలు సూపరింటెండెంట్ కు మెమో జారీ చేశారు. జువైనల్ హోమ్ బాలలు తప్పించుకుపోకుండా అదనపు సిబ్బందిని నియమించాలని మంత్రి సీతక్క ఈ సందర్భంగా ఆదేశాలిచ్చారు.ఇదిలా ఉండగా, మంగళవారం రాత్రి జువైనల్ హోమ్ నుంచి ఐదుగురు బాలలు తప్పించుకుపోయారు. ఈ ఘటనపై సచివాలయంలో

2లో



## ప్రధానిగా మోదీ అరుదైన రికార్డ్.



భారత రాజకీయాల్లో ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన ఘనత సాధించారు. చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. జూలై 25, 2025 నాటికి ఎక్కువ కాలం భారత ప్రధానిగా ( 4,078 రోజులు) పనిచేసిన రెండో వ్యక్తిగా ఆయన నిలిచారు. గతంలో 1964 నుంచి 1977 మధ్య నిరంతరాయంగా దేశాన్ని అత్యధిక కాలం పాలించిన ప్రధానిగా దివంగత

2లో

## భారీ వర్షాలు.. జనం బెంబేలు

### హైదరాబాద్‌లో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. నగర శివారులోని జలశయాలు నిండికుండను తలపిస్తున్నాయి.




హైదరాబాద్, జులై 25: బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో.. హైదరాబాద్‌తోపాటు నగర శివారు ప్రాంతాల్లో గత రెండ్రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. ఈ వర్షాల కారణంగా ప్రజలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. మరోవైపు మరో రెండ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక వర్షం.. కొంత సేపు ముసురులా.. మరికొంత సేపు భారీగా కురవడంతో పలు కాలనీలు నీట మునిగాయి. అలాగే రహదారులపైకి సైతం భారీగా నీరు వచ్చి చేరింది. దీంతో నగరపాలక సంస్థ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తమయ్యాయి.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గ్రేటర్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఆ నీరు సక్రమంగా వెళ్లే డ్రైనేజ్ మార్గం లేక పోవడంతో.. స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక హైటెక్ సిటీ, ఎంజే మార్కెట్, మాదాపూర్, ఉప్పల్, కుషాయిగూడ, ముషీరాబాద్, అమీర్‌పేట్, చాదర్‌ఘాట్, మలక్‌పేట, దిల్‌షుఖ్‌నగర్, కొత్తపేట్, ఎల్బీ నగర్, హయత్ నగర్, సరూర్ నగర్, కోఠి, అబిడ్స్, బేగంబజార్, పాతబస్తీ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది.ఇక భారీ వర్షాలతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. వివిధ ప్రాంతాల్లో కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో.. ఫ్యూజ్ ఆఫ్ కాల్‌కు ఫోన్ చేసినా.. స్పందన కరువైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. జంట నగరాల శివారు ప్రాంతంలోని జలాశయాల నీటి మట్టం భారీగా పెరిగింది. మరోవైపు హుస్సేన్ సాగర్ నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. దీంతో దిగువనున్న ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఇంకోవైపు.. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, పోలీసులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# బీసీలపై నిజంగా అంత ప్రేమ ఉంటే.. బీసీని సీఎం చేయాలి: కిషన్ రెడ్డి

ఎన్నికల సమయంలో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ముస్లింలకు కేటాయించిన ఉదాహరణను గుర్తు చేశారు. ఆ సీట్లలో అధికశాతం %గూ×వీ×వీ% అభ్యర్థులే గెలిచారని ఆరోపించారు. ఇప్పుడు కూడా బీసీ కౌంటుగా ముస్లిం అభ్యర్థులకే అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు..
బీసీ కమీషన్‌కు రాజ్యాంగ హోదా, కేంద్ర కేబినెట్‌లో పలువురు బీసీ మంత్రుల నియామకం, కుల గణాంకాల కోసం చట్టబద్ధమైన ప్రయత్నాలు చేస్తూ.. బీసీల అభ్యున్నతికి కేంద్రం కృషి చేస్తుందని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ప్రధాని మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఆయన కులాన్ని విమర్శించడం బాధాకరమని పేర్కొన్నారు.
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో హైకోర్టు ఆదేశాలను పాటించాలని డిమాండ్ చేసిన కిషన్ రెడ్డి.. రిజర్వేషన్లు నిజమైన బీసీలకు వర్తించాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి బీసీల పట్ల నిజంగా ప్రేమ ఉంటే.. తన పదవికి రాజీనామా చేసి బీసీ వర్గానికి చెందిన నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమించాలంటూ ఆయన సూచించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఆర్డినెన్స్ – సస్పెన్స్ ఎందుకో తెలుసా?

ఇప్పటికే రెండు బిల్లులు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో, ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదమిస్తారా? లేదా? అనే సందేహం కొనసాగుతోంది. ప్రత్యేకించి అటార్నీ జనరల్ ఏ విధమైన న్యాయ సలహా ఇస్తారన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.
పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, అది రాష్ట్రానికి బలమైన అధికారాన్ని ఇస్తుంది. కానీ, సుప్రీం కోర్టు గతంలో చెప్పినట్లు మొత్తం రిజర్వేషన్లు 50 శాతాన్ని మించకూడదన్న నిబంధనను గవర్నర్ పరిగణనలోకి తీసుకుంటారేమో అన్న అనుమానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అటార్నీ జనరల్ ప్రతికూల సలహా ఇస్తే, ఆ ఆధారంగా గవర్నర్ ఆర్డినెన్సును తిరస్కరిస్తే, బీజేపీపై విమర్శలు రావొచ్చని రాజకీయ వర్గాల్లో విశ్లేషణ సాగుతోంది. ముఖ్యంగా బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేకే బీజేపీ అడ్డుపడుతోందని కాంగ్రెస్ వర్గాలు ఆరోపించే అవకాశముంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రధాన అంశంగా ఇది మారే పరిస్థితి కనిపిస్తోంది.

# బాలలు మిస్.. మంత్రి సీతక్క సీరియస్

మంత్రికి జువైనల్ వెల్ఫేర్ శాఖ అధికారులు నివేదిక సమర్పించారు. జువైనల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చార్వాక్, అసిస్టెంట్ చీఫ్ ప్రొబేషన్ సూపర్వైజర్ నవీన్ ఘటన వివరాలను మంత్రికి వివరించారు. తప్పించుకుపోయిన ఐదుగురు బాలల్లో ముగ్గురు ఆచూకీ లభించిందని.. మిగిలిన ఇద్దరు బాలల ఆచూకీ కనుక్కునేందుకు పోలీసుల సహాయం తీసుకుంటున్నామని మంత్రికి అధికారులు వెల్లడించారు.

# ప్రధానిగా మోదీ అరుదైన రికార్డ్.

ఇందిరా గాంధీ పేరిట ఉన్న రికార్డును ఆయన అధిగమించారు. అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన తొలి వ్యక్తిగా దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నిలవగా, ఆయన తర్వాత ప్రస్తుతం ప్రధాని మోదీ రెండో స్థానంలో నిలిచారు. స్వతంత్ర భారతదేశంలో జన్మించిన తొలి ప్రధానమంత్రి అయిన 74 ఏళ్ల మోదీ, గత ఏడాది జూన్‌లో వరుసగా మూడోసారి ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మే 26, 2014న తొలిసారి అత్యున్నత పదవిలోకి అడుగుపెట్టిన భారతీయ జనతా పార్టీ (బిజెపి) నాయకుడు, కాంగ్రెసేతర పార్టీ నుండి ఎక్కువ కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన వ్యక్తి కూడా నరేంద్ర మోదీ నిలిచారు.

ఇందిరా గాంధీని అధిగమించిన ప్రధాని మోదీ!

జూలై 25న శుక్రవారంతో ప్రధాని మోడీ వరుసగా మూడు పర్యాయాలు 4,078 రోజుల పదవి కాలాన్ని పూర్తి చేసుకున్నారు. దీంతో ఆయన భారతదేశంలో వరుసగా అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన రెండో వ్యక్తిగా నిలిచారు. జనవరి 24, 1966 నుండి మార్చి 24, 1977 వరకు వరుసగా 4,077 రోజులు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరా గాంధీని అధిగమించి ప్రధాని మోదీ రెండో స్థానంలోకి వచ్చారు.

అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన తొలి వ్యక్తిగా నెహ్రూ!

ఇందిరా గాంధీ జనవరి 14, 1980 నుండి అక్టోబర్ 31, 1984న ఆమె హత్యకు గురయ్యే వరకు ప్రధానమంత్రిగా కూడా పనిచేశారు. ఆమె తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ ఆగస్టు 15, 1947 నుండి మే 27, 1964 వరకు 16 సంవత్సరాల 286 రోజులు ప్రధానిగా పనిచేసి, భారతదేశానికి అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా నిలిచారు.

వరుసగా 3సార్లు ప్రధాని అయిన కాంగ్రెసేతర నేత!

ప్రధానమంత్రి కాకముందు, 2001 నుండి 2014 వరకు అత్యధిక కాలం గుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కూడా ప్రధాని మోదీ పనిచేశారు. ఆ తర్వాత దేశానికి ప్రధాని అయ్యారు. అయితే ప్రధానమంత్రిగా రెండు పదవీకాలాలను పూర్తి చేసుకొని వరకుసగా మూడోసారి కూడా ప్రధానిగా ఎన్నికైన మొదటి ఏకైక కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా కూడా నరేంద్ర మోదీ నిలిచారు. అంతేకాకుండా లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా మెజారిటీ సాధించిన మొదటి కాంగ్రెసేతర నాయకుడు కూడా నరేంద్ర మోదీనే!

2014 నుంచి వరుసగా 3 సార్లు అధికారంలోకి బీజేపీ

తొలిసారిగా 2014లో 272 సీట్లతో భారీ మెజారిటీతో బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. అప్పుడు మోదీ బీజేపీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉన్నారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో 543 లోక్‌సభ స్థానాల్లో 303 గెలుచుకుని బీజేపీ తన సంఖ్యను మరింత మెరుగుపరుచుకుంది. అయితే 2024లో జరిగిన ఎన్నిల్లో బిజెపీ సగం స్థానాలను కోల్పోయినప్పటికీ %చీణూ% భాగస్వాముల మద్దతుతో వరుసగా మూడవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది దీంతో నరేంద్ర మోదీ మరోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జూలై 25(నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శనివారం (26.07.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 12.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, యన్నంపేట్, ఇస్మాయిల్ ఖాన్ గూడ. ఉదయం10.00 నుండి 10.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, కె.ఎల్.ఆర్ కాలనీ, యమనం పేట్ అండ్ ఘనపూర్ ఇండస్ట్రియల్ ఏరియా. ఉదయం10.30 నుండి 11.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, హెచ్పీసీఎల్. ఉదయం11.0 నుండి 11.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఘట్కేసర్ టౌన్. మధ్యాహ్నం 12.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, కొండాపూర్ విలేజ్, బాలాజీ నగర్. మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఎన్ ఎఫ్ సి నగర్.
పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం (26.07.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం 14.30 నుండి 1430 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, వెంకటాద్రి టౌన్షిప్, చౌదర్ గూడా, విజయపురి కాలనీ, శివాజీ నగర్, ఓయూ కాలనీ. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# నేడు మల్లాపూర్ లో బీఆర్ఎస్వి రాష్ట్ర స్థాయి తెలంగాణ విద్యార్థి సదస్సు

## – ఏర్పాట్లను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, విద్యార్థి నాయకులు, నేతలు





**ఉప్పల్, జూలై 25 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ వివిఎన్ఆర్ గార్డెన్స్ లో 26వ తేదీ బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో జరగనున్న తెలంగాణ విద్యార్థి సదస్సు జరగనుంది. శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ , గ్యాదరీ కిషోర్ కుమార్ , బి ఆర్ ఎస్ వి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్లు సదస్సు ఏర్పాట్లను పరిశీలించారు.ఉదయం 10 గంటలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ప్రారంభోపన్యాసం, భోజన విరామం తర్వాత కవి గాయకులు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ప్రసంగం,
ఆ తరువాత మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి గారి ప్రసంగం ఉంటుందని తెలిపారు.
తదనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్వి విద్యార్థులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, బీఆర్ఎస్వి విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం వి ఆర్ ఎస్ వి నేతలు, ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోడిగ్రీ అడ్మిషన్ల దరఖాస్తులకి ఆహ్వానం







**ఉప్పల్, జూలై 25 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం డిగ్రీ బి.ఏ / బి.కాం/ బి.ఎస్సీ లో చేరుటకు స్పెషల్ ఫేజ్ అడ్మిషన్ల కొరకు నోటిఫికేషన్ విడుదల చేయబడింది. ఈ స్పెషల్ ఫేజ్ లో ఇంతవరకు దోస్తు రిజిస్ట్రేషన్ చేసుకోనటువంటి అభ్యర్థులకు చివరి అవకాశం ఇవ్వడం జరిగింది. అర్హత గలవారు ఈనెల 25 నుండి 31 తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ పెట్టుకునే అవకాశం ఉందని, ఈ ఫేజ్ లో లోకల్, నాన్ లోకల్ అభ్యర్థులకు కూడా అవకాశం ఇవ్వడం జరిగిందని ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ జల్దా విశ్వనాథ్ కుమార్ తెలిపారు. కావున ఇంతవరకు డిగ్రీలో అప్లై చేయనటువంటి విద్యార్థులకు, ఏ కళాశాలలో కూడా ఇంతవరకు జాయిన్ కానటువంటి విద్యార్థులకు, నాన్ లోకల్ అభ్యర్థులకు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కళాశాల ప్రిన్సిపల్ డా.కె. విజయ్ కుమార్ తెలిపారు.

# నాచారం డివిజన్ లో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పర్యటన

## సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

**ఉప్పల్, జూలై 25 ( నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్ లోని సమస్యలపై కార్పొరేటర్ విన్నపం మేరకు శుక్రవారం డివిజన్ లో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నాచారంలోని పలు సమస్యలను వారికి వివరించడం జరిగింది.ప్రధానంగా నాచారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరుకోవడంతో సుమారు నాలుగు సంవత్సరాల క్రితం కూల్చివేయడం జరిగిందని ఆ స్థానంలో నూతన అంగన్వాడి స్కూల్ నిర్మించాలని కోరడం జరిగింది. నాచారం డివిజన్ వార్డు కార్యాలయాన్ని సుమారు కోటి 50 లక్షల రూపాయలతో స్టిల్ట్ o3 నిర్మాణం పూర్తి చేయడమైనదని కేవలం లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతో వార్డు కార్యాలయం ప్రారంభించలేదని లిఫ్టు మంజూరు చేయాలని కోరడమైనది. పటేల్ కుంట చెరువు వద్ద నిర్మించిన శివరేజ్ డైవర్షన్ పైప్లైన్ పనులను తొందరగా పూర్తి చేయాలని కోరారు.ఎర్రకుంట లోని హిందూ స్మశాన వాటికను వైకుంఠధామముగా తీర్చిదిద్దాలని కోరడం జరిగింది.పటేల్ కుంట చెరువును సుందరీకరించి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, రెడ్డి స్మశాన వాటికలో కూలిపోయిన కాంపౌండ్ వాల్ నిర్మించాలని అలాగే మిగిలిన వసతులకు నిధులు మంజూరు చేయాలని, డివిజన్లో 5 ప్రాంతాలలో ఓపెన్ జిమ్ములను మంజూరు చేయాలని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ ను కోరారు. అన్ని అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ స్వయంగా పర్యవేక్షించి సానుకూలంగా



స్పందించారు.ఈ కార్యక్రమంలో కాప్ర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ వినీత్, బిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఇన్వెస్టిచర్ సెర్మోనీ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, జూలై 25 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ సెర్మోని వేడుకలకు ఉప్పల్ కార్పోరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి జ్యోతి ప్రజలన చేసి ఇన్వెస్టిచర్ సెర్మోనీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్, నియామక పత్రాలను అందించారు.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ– లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ ఆధునిక విధానంలో బోధన చేపడుతూ విద్యారంగంలో రానిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు బాల్యం నుండే చదువుతో పాటు ఆటపాటలు, సోషల్ సర్వీస్, సంస్కృతిక కార్యక్రమాలతో పాటు నాయకత్వ భోదనలు అవసరమని అన్నారు. అప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో క్రమశిక్షణ ప్రతిభగల పౌరులుగా ఎదుగుతారని భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరెస్పాండెంట్ బ్రదర్ జోసెఫ్ పసల ,లుకాస్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బందికి రక్షణ పరికరాల కిట్లను పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, జూలై 25 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ నియోజకవర్గం డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని గ్రౌండ్ లో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి జిహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది సేవలు అభినందనీయమని వారు చేసే సేవకు ఎంత పారితోషికం ఇచ్చిన తక్కువేనని, శానిటేషన్ సిబ్బంది ఒక్కరోజు లేకున్న హైదరాబాద్ హస్త వ్యస్తం అవుతుందని వారితో ప్రతి ఒక్కరు కూడ గౌరవంతో మెల్లగాలని సూచించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి ,శానిటేషన్ సిబ్బంది, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ చిన్న చెరువు ను పరిశీలించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, అధికారులు



**ఉప్పల్, జూలై 25 ( నమస్తే హైదరాబాద్ ):** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రామంతపూర్ చిన్న చెరువులోకి వరదనీరు చేరి చెరువు నిండుకుండలా మారింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ముందుజాగ్రత్త చర్యగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి చెరువును పరిశీలించారు.చెరువు పరిస్థితి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి.ఇ. శుక్లజ, ఏ.ఇ. సుధీర్, జిహెచ్ఎంసి ఈ. ఈ. హరిలాల్, డి. నాగమణి, ఏ.ఈ. మౌనిక, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, గంగపుత్ర సంఘం నాయకులు దీటి మల్లయ్య, పూస సత్తయ్య, భాస్కర్, యాదవ సంఘం నాయకులు సర్వసత్తయ్య, రాజు, బొడ్డుపల్లి లింగం, బీజేపీ నాయకులు కృష్ణమూర్తి, యాదగిరి, వెంకటయ్య వరకల స్వామి, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ నూతన డివిజనల్ రైల్వే మేనేజర్ గా గోపాలకృష్ణన్



## శుభాకాంక్షలు తెలిపిన సిడబ్ల్యూసి మెంబర్/ ఎస్ సి ఆర్ ఇ ఎస్ సెక్రటరీ కోదాటి దిలీప్

**కాజీపేట జూలై 25 నమస్తే హైదరాబాద్** సికింద్రాబాద్ డివిజన్ నూతన డివిజినల్ రైల్వే మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన గోపాలకృష్ణన్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సిడబ్ల్యూసి మెంబర్ మరియు ఇంజనీరింగ్ బ్రాంచ్/ సెక్రటరీ/ఎస్ సి ఆర్ ఇ ఎస్ /కాజీపేట్ కోదాటి దిలీప్. అంతరం ఎస్ సి ఆర్ ఇ ఎస్ ఆధ్వర్యంలో డి ఆర్ యం రివ్యూ పి ఎన్ ఎం సమావేశంలో ఉద్యోగుల సమస్యలపై చర్చ లో డివిజనల్ సెక్రటరీ ప్రభురాజ్. కోదాటి దిలీప్, వెంకటనారాయ మధు, పాక రాజ్ కుమార్ , నవత ,తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మవారి బోనాలకు పరమేశ్వర్ రెడ్డికి ఆహ్వానం



**ఉప్పల్, జూలై 25 ( నమస్తే హైదరాబాద్ ):** మహంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా ఉప్పల్ మహంకాళి దేవాలయానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ని ఆహ్వానించిన మహంకాళి ఆలయ కమిటీ ప్రతినిధులు శుక్రవారం ఆహ్వాన పత్రికను అందజేసి అమ్మవారి బోనాల ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి దేవాలయం కమిటీ ఛైర్మెన్ తెల్కల మోహన్ రెడ్డి,ఈఓ. వీరేశం,సభ్యులు రాగవేందర్ గుప్తా,గుమిడెల్లి కృష్ణ,మేనంపల్లి అండలు,అలుగుల అనిల్ కుమార్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# చిల్కానగర్ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు:కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

## -ఆలయాల వద్ద సౌకర్యాలకు 20 లక్షల నిధులు మంజూరు





**ఉప్పల్, జూలై 25 ( నమస్తే హైదరాబాద్ ):** చిలుకా నగర్ డివిజన్ లో ఆదివారం జరిగే బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు అన్ని చేయాలని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కార్పొరేటర్ జిహెచ్ఎంసి, ఎలక్ట్రిసిటీ, శానిటేషన్ అధికారులతో కలిసి పలు ఆలయాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.డివిజన్లోని లోని మరల మైసమ్మ, పోచమ్మ, మజ్జి గౌరమ్మ ఆలయాల తో పాటు ఇతర ఆలయాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు.బోనాల పండుగను పురస్కరించుకొని ఆలయాల పరిసర ప్రాంతాలకు 20 లక్షల నిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మంజూరు చేయించినట్టు తెలిపారు.

జిహెచ్ఎంసి అన్ని శాఖల అధికారులను కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆదేశించారు. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఉత్సవాలు జరిగే ఆలయాలను కార్పొరేటర్ బన్నాల గీత సందర్శించారు. వర్షాకాల నేపథ్యంలో ఆలయాల వద్ద పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాత్రి వేళలో భక్తులకు ఇబ్బంది కలగకుండా వీధి దీపాలు, వెలిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గుడికి వచ్చే దారిలో రహదారులన్నీ గుంతలు లేకుండా మరమ్మత్తు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కోరారు. బోనాలు ఉత్సవాలను అత్యంత వైభవంగా, శాంతియుతంగా జరుపుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారుల సైతం కోరారు. బోనాల ఉత్సవాలను చిల్కానగర్ కె తలమానికంగా నిలిచేలా నిర్వహిస్తామని కార్పొరేటర్ బన్నాల తెలిపారు ప్రతి ఆలయం వద్ద పాత హెూల్స్ ని ప్యాచ్ వర్క్ చేయించడం జరిగిందని, పారిశుద్ధ్యం మంచినీటి, జిహెచ్ఎంసి లైట్స్, మరియు విద్యుత్ డిపార్ట్మెంట్ల వారితో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. కార్యక్రమంలో డి.ఈ. వెన్నెల గౌడ్, ఏ.ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, శానిటేషన్ డిపార్ట్మెంట్ డి. ఈ. చందన, ఎలక్ట్రిసిటీ సిబ్బంది రాము, వాటర్ వర్క్స్ సిబ్బంది శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ధర్మసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్




**ధర్మసాగర్ జులై 25 (నమస్తే హైదరాబాద్ ):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల పరిధిలో ఉన్న గ్రామ ప్రజలకు భారీ వర్షాల కారణంగా ప్రజలు బయటికి రావద్దని అన్నారు బావుల వద్ద పోలాల వద్ద విష పూరితమైన పాములు బయటకు వస్తూ ఉంటాయి రైతులు అధిక వర్షాలు ఉన్నందున భావిల దగ్గరికి వెళ్ళవద్దు అని అత్యవసరమై వెళ్లవలసి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు మరియు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లేటప్పుడు చెరువులు కుంటలు గమనించాలన్నారు అలాగే ఏదైనా పాత గోడల వద్ద పాత ఇండ్ల వద్ద వర్షం పడుతున్నప్పుడు వాటి పక్కన నిలబడవద్దు అని అన్నారు ఏదైనా ప్రమాదం జరిగితే 100 డయల్ చేయగలరని ధర్మసాగర్ మండల పరిధిలో ఉన్న గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# హౌసింగ్ బోర్డ్ స్థలాలను ఇష్టారాజ్యంగా వేలం వేస్తామంటే ఊరుకోం..

## జనసేన నాయకులు ప్రేమ కుమార్

**కూకట్ పల్లి (నమస్తే హైదరాబాద్):** శుక్రవారం కెపిహెచ్బి కాలనీ ఐదవ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ నందు కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల సౌలభ్యం కొరకు దేవాలయాలకు, పాఠశాలలకు, ఆట స్థలాల కొరకు , 10% స్థలాన్ని కేటాయిస్తూ ఆనాడు ప్రభుత్వం హౌసింగ్ బోర్డ్ ద్వారా ఎకరాలలో ల్యాండ్ పులింగ్ చేసి ఈ డబ్ల్యూ ఎస్, ఎల్ ఐ జి, ఎం ఐ జి, హెచ్ ఐ జి రూపేనా వివిధ కేటగిరీల ఇల్లు కట్టించి ప్రజలకు అనుకూలమైన ధరలకు వాయిదా పద్ధతిలో మంజూరు చేశారు , ప్రస్తుతం హౌసింగ్ బోర్డ్ అధికారులు స్థలాలను ప్రవేట్ వ్యక్తులకు వేలం ద్వారా వ్యాపారం చేసి అమ్ముకొని డబ్బులు దండుకోవాలని చూస్తున్నారు ఇది దారుణం. హౌసింగ్ బోర్డ్ లో మిగిలిన ఎకరాల స్థలాలను పాత పద్ధతిలో వివిధ కేటగిరీలలో అన్ని సౌకర్యములతో ఇల్లు కట్టించి అనుకూలమైన ధరలతో ప్రజలకు మంజూరు చేయవలసిందిగా జనసేన తరపున హౌసింగ్ బోర్డ్ అధికారులను కోరుతున్నాం అన్నారు . ఇప్పటివరకు వేలం ద్వారా వచ్చిన ధనమును కొంత శాతం హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధి కొరకు వాడాలని , ఏసియాలోనే అతిపెద్ద హౌసింగ్ బోర్డ్ లో పిల్లలు క్రికెట్ ఆడుకోవడానికి ఆటస్థలం లేదని , కైలాపూర్ గ్రౌండ్ ని పిల్లల ఆడుకోవడానికి అన్ని సౌకర్యాలతో కేటాయించాలని కోరుతూ , పేద ప్రజల




శుభకార్యాలకై కేటాయించిన ఫంక్షన్ హాల్ ని కూడా వేలం వేయడానికి హౌసింగ్ బోర్డ్ అధికారుల ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది అట్టి దారుణం జరిగినచో తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్ ,వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్ ,అంజి , సుంకర సాయి, బండిరెడ్డి క్రాంతి , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిగా సూర్యాపేట జిల్లా కలెక్టర్

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మునగాల మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఉపాధ్యాయుడుగా మారి పదో తరగతి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. మునగాల మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి పదవ తరగతి విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలించారు.అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులకు సూచనలు అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి వైద్య సిబ్బందికి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ఎప్పటికప్పుడు శానిటైజర్ చల్లి వ్యాధుల పట్ల ప్రజలకు చైతన్య పరచాలన్నారు.

## శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం రాష్ట్ర ఐటీ ,పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిలు స్వామి వారిని దర్శించుకొని అనంతరం దేవాలయ సముదాయంలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానదేంద్ర స్వామిని మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి , మిరియాల రాఘవ రావు, సుభాష్, సుప్రజ ప్రవీణ్, ఉరిటీ వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

## డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం



**కూకట్ పల్లి (నమస్తే హైదరాబాద్)**:ఆల్విన్ కాలనీ124 డివిజన్ పరిధిలోని శంషిగుడా లో నివసించే మంగలి శంకర్(54) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డి వి.జి ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కాసాని శంకర్, మల్లేష్, ఫారూఖ్, శివ, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## సొంత ఖర్చులతో పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ను పెట్టిన వేణుగోపాల్ రెడ్డి దంపతులు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామానికి చెందిన వంగాల వేణుగోపాల్ రెడ్డి సరళ రెడ్డి దంపతులు గత కొద్ది రోజుల క్రితం వారి మనవడు పుట్టినరోజు సందర్భంగా తన సొంత ఖర్చులతో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పిల్లలకు వాటర్ బాటిల్స్ బహుమతులుగా అందజేశారు. అలాగే వారు ఇచ్చిన మాట ప్రకారం మినరల్ వాటర్ ప్లాంట్ పెడతానని వెంటనే 50,000 రూపాయలు పెట్టుబడితో శుక్రవారం వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను అభినందించిన, స్కూల్ హెచ్ఎం సుచిత్ర ఆనంద్, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయకుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకపోతుల నరసింహ గౌడ్, కత్తుల సోమిరెడ్డి,వడ్లకొండ పద్మయ, కొండ చిన్న మల్లారెడ్డి, కొమ్ము రాములు, దాస గాని బిక్షపతి, బుచ్చిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు,పాల్గొన్నారు,

## అత్యంత పవిత్రమైన మక్కాకు వెళ్తున్న జర్నలిస్టు సిరాజ్ ను సన్మానించిన... ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు......

**నమస్తే హైదరాబాద్,** కల్వకుర్తి పట్టణానికి చెందిన రిపోర్టర్ సిరాజ్ ఈనెల 26 తేదీన తన సోదరుడితో కలిసి మక్కా ఉమ్రా యాత్రకు వెళ్తున్న సందర్భంగా కల్వకుర్తి జర్నలిస్టు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మక్కాయాత్ర ముగించుకొని ఆయురారోగ్యాలతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు లు పాల్గొన్నారు.

# హబ్సిగూడ డివిజన్ లో ఘనంగా ఫలహార బండ్ల ఊరేగింపు

## - పాల్గొన్న జెక్కిడి శివసేన రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, ఆకారపు అరుణ్ పటేల్





**ఉప్పల్, జూలై 25 ( నమస్తే హైదరాబాద్ ):** హబ్సిగూడ డివిజన్ లో ఆషాడ బోనాల ఉత్సవాలలో పలారం బండి ఊరేగింపు లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లిజెక్కిడి శివ చరణ్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం శామ్ (పండు) తదితరులు హబ్సిగూడ డివిజన్ లోని రామ్ రెడ్డి నగర్,వాసవినగర్,-4 వాసవినగర్ - 2, కామాక్షిపురం, శ్రీనివాసపురం ఇతర ప్రాంతాల్లో జరిగిన పలహార బండి ఊరేగింపు లో పాల్గొన్నారు.

## మేడిపల్లి భగత్ సింగ్ నగర్ లో పర్యటించిన అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్)**:మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో మేడిపల్లి భగత్ సింగ్ నగర్ కాలనీలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్త పర్యటించారు. పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిల్లేశ్వర్, మేడిపల్లి మండల తహసీల్దార్ హసీనా తో కలిసి గుడిసెల్లో నివాసం ఉంటున్న వారితో మాట్లాడారు.ప్రభుత్వం వారికి సర్వేనెంబర్= 48, 5 ఎకరాల స్థలంలో వేసినటువంటి గుడిసె వాసులకు జీ ప్లస్ టూ ప్రకారం ఇండ్లు నిర్మించి మోడరన్ కాలనీ గా తీర్చిదిద్దానున్నామని అందుకు అందరూ సహకరించాలని కోరారు. కానీ అక్కడ నివాసులు ఆవిధంగా నిర్మాణానికి ఒప్పుకోలేదు. తమకు 60 గజాలు పట్టా ఇచ్చి, అందులో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తమకు అదిశగా తమకు ప్రభుత్వం నుండి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నివాసులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. మీ ప్రతిపాదనను ప్రభుత్వానికి తెలియజేస్తానని తెలిపి అక్కడినుండి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు వి బి బాలరాజ్ కాలనీవాసులు నాగరాజు ఇస్తారి సోమరాజు సిహెచ్ మాధవి మహాలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు చేసిన వ్యవసాయ అధికారి దివ్య,ఎస్సై సృజన్ కుమార్







**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలో ఎరువుల దుకాణాలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి బి దివ్య,స్థానిక ఎస్సై సృజన్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి దివ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి డీలరు పివో వైస్ మిషన్ ద్వారా ఎరువులను అమ్మాలన్నారు. లైసెన్స్ స్టాక్ బోర్డు ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలని చెప్పారు. విత్తన అమ్మకాలను రైతు వారిగా రిజిస్టర్ లో పొందుపరచాలని సూచించారు. ఏ డీలర్ అయిన ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఎరువులు పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. వారితోపాటు ఏఈఓ సాగర్, కానిస్టేబుల్ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల కోసం పలు డివిజన్లో పర్యటించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి):** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి శుక్రవారం కెపిహెచ్బి మరియు ఫతేనగర్ డివిజన్ లలో పర్యటించారు.ముఖ్యంగా ప్రజలు ట్రాఫిక్ తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని కూకట్ పల్లి లో ఇప్పటికే గత పదేళ్ల కాలంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో ఫ్లై ఓవర్లు,అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ కార్యక్రమాలను చేపట్టామని అయినా కూడా పెరుగుతున్న జనాభా నేపథ్యంలో కొత్త ఫ్లై ఓవర్లు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాలు చేయడానికి ఇందులో భాగంగా వసంత నగర్ కాలనీ నుంచి గోకుల్ ఫ్లాట్స్ మీదుగా హై టెన్షన్ రోడ్డులో రైలు ఓవర్ బ్రిడ్జ నిర్మాణం, మరియు కూకట్ పల్లి హుడా ట్రక్ పార్క్ స్థలము క్రీడా ప్రాంగణంగా మార్చుటకు పరిశీలన, అలాగే జేఎన్టీయూ సర్కిల్ అభివృద్ధికి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్కై వే ఏర్పాటు చేయడం కోసం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా మూసాపేట ఆంజనేయ నగర్ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం మరియు కూకట్ పల్లివై జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ఫ్లైఓవర్ బ్రిడ్జ్ మరియు అండర్ పాస్ నిర్మాణం కోసం చర్యలు చేపట్టే విధంగా నిర్ణయించారు. అనంతరం ఫతేనగర్ వెంకటేశ్వర నగర్ లో పాత నడక బ్రిడ్జ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దానికి నూతనంగా నిర్మాణం చేసేటట్లు చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు, పండాల సతీష్ గౌడ్,స్ చిన్నారెడ్డి, ఈ ఈ రమేష్, డి ఈ శంకర్, ఏ ఈ రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని,అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ ప్రజలకు సూచించారు.శుక్రవారం చందానగర్ డివిజన్ పరిధిలోని విశ్వేశరయ్య కాలనీ, సాయి నగర్ కాలనీలలో ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతల్లో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , పలు శాఖల సంబంధిత అధికారులతో కలసి ఎమ్మెల్యే గాంధీ పర్యటించారు. సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుడ్తూ గత రెండు మూడు రోజులుగా అన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ వారు తెలియజేశారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వర్షం వల్ల తడిసిన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ఇనుప స్తంభాలను తాగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇంట్లో ఉండే విద్యుత్ పరికరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వయోవృద్ధులు బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# పాఠశాలల్లో లైబ్రరీ ప్రాధాన్యతను పెంచండి

## మండల కాంప్లెక్స్ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):**దేవరుప్పుల మండలంలోని జడ్పీహెచ్ఎస్ కామారెడ్డి గూడెంలో జరిగిన ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న సందర్శించారు. పాఠశాలలో లైబ్రరీ గది లేదా లైబ్రరీ కార్నర్ తప్పనిసరిగా ఏర్పాటుచేసి విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంచాలని ప్రధాన ఎజెండాతో నిర్వహిస్తున్న కాంప్లెక్స్ సమావేశంలో ఆయన ఉపాధ్యాయుల ఉద్దేశించి మాట్లాడుతూ, అన్ని పాఠశాలల్లో లైబ్రరీ ప్రాధాన్యతను పెంచాలని అన్నారు. దేవరుప్పుల మండలంలోని పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు పెరిగిన సందర్భంగా మండల ఉపాధ్యాయులను అభినందించారు. మండలంలోని మాదాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదు విశేషంగా పెరగడంతో పాటు, ఎక్కువ పాఠశాలల్లో ఎంతో కొంత నమోదు పెరగడం ఉపాధ్యాయుల పని విధానానికి నిదర్శనమని పేర్కొన్నారు. వన మహోత్సవం, ఇంకుడు గుంతల నిర్మాణం మొదలగు కార్యక్రమాలు విజయవంతంగా నడిచాయని, రాష్ట్రం నుండి వచ్చే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహించడంతోపాటు సమాచారాన్ని ఆన్లైన్ చేయడంలోనూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఉత్తమ బోధనాభ్యసన కార్యక్రమాలతో సమాజంలో ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ట పెంచాలని ఆయన సూచించారు. పెద్దమడూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తమ పాఠశాలలో తాము స్వయంగా తయారు చేసిన బోధనాభ్యసన సామాగ్రిని ప్రదర్శించారు. దేవరుప్పుల బస్టాండ్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి మాదిరి పాఠం బోధించారు. జ్ఞానానంద కీర్తి, దిలీప్ రెడ్డి, కళ్యాణి పాఠశాలలో లైబ్రరీల నిర్వహణ గురించి వివిధ సెషన్లు నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి జి. కళావతి అధ్యక్షతన జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో, కామారెడ్డి గూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్రకుమార్, మండల ఆర్ పి లు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని గోపనపల్లి మంజీర డైమండ్ హైట్స్ అపార్ట్మెంట్ వాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా మంజీర డైమండ్ హైట్స్ ప్రాంతంలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని, మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ను అపార్ట్మెంట్ వాసులు కోరారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు . దీంతో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. మంజీర డైమండ్ హైట్స్ అపార్ట్మెంట్ వాసులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భూగర్భడ్రైనేజీ సీసీ రోడ్డు ,మరియు ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం వ్యవస్థ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ పనులను మరియు రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని,మంజీర మంచి నీటి వసతిని మెరుగుపరుస్తామని,దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి కాలనీ లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలియచేసారు.పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తలెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మంజీర డైమండ్ హైట్స్ కాలనీ వాసులు పి ఆర్ రావు ,అతుల్,సత్యనారాయణ,రెడ్డి,ఫణి, వెంకటేష్, అర్జుజ్, వరుణ్,సత్యనారాయణ, ప్రవీణ్, సుందర చారి ,సీనియర్ నాయకులు శేఖర్ సుమన్, తిరుపతి,స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు ఎయిర్‌పోర్టుకు ముందడుగు

**వరంగల్ ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



**హనుమకొండ జూలై 25 (నమస్తే హైదరాబాద్ ):**వరంగల్ నగర అభివృద్ధికి దోహదపడే మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య అన్నారు. భూసేకరణ నిమిత్తం 205 కోట్లు విడుదల చేస్తూ నేడు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఎంపీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. విమానాశ్రయ ఏర్పాటుకు సాంకేతిక అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల పరిమితిపై ఇప్పటికే కేంద్రం నుంచి అనుమతి పొందిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు నిధులు విడుదల చేయడం ద్వారా తన నిబద్ధతను మరోసారి చాటుకుంది అని పేర్కొన్నారు. ఎంతో గొప్ప చారిత్రక ప్రాధాన్యం కలిగిన వరంగల్ నగర అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి అన్నారు. వరంగల్ ప్రజలు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఆకాంక్షలకు ఈ నిర్ణయం ఒక ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. ఇప్పుడు కేంద్ర విమానయాన శాఖ కూడా రాష్ట్ర ప్రభుత్వ చొరవను దృష్టిలో ఉంచుకొని ఎయిర్పోర్ట్ నిర్మాణ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బీసీలను మోసం చేస్తే ఊరుకునేది లేదు

**బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్, బీజేపీలది ద్వంద నీతి -మంత్రి కొండ సురేఖ**



**హనుమకొండ జూలై 25 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, బీజేపీ మోసం చేస్తే తాము ఊరుకునేది లేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఒక బీసీ మంత్రిగా... బీసీ బిడ్డగా... ఈ విషయంలో కపట వైఖరిని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవలంభిస్తే... తాము ప్రజల్లో ఎండగడతామని మంత్రి సురేఖ హెచ్చరించారు. శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్‌లతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లును తాము అసెంబ్లీలో ప్రవేశపెట్టి కేంద్రానికి పంపిస్తే బీజేపీ దాన్ని ఆపిందని ఇది సహేతుకం కాదన్నారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి దగ్గర ఉందని చెప్పారు. అయితే, దాన్ని ఒప్పుకుంటారా? లేదో రాష్ట్ర ప్రజలకు బీజేపీ, కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని సురేఖ డిమాండ్ చేశారు. బీసీలను మోసం చేసే కార్యక్రమాలు చేయొద్దని బీజేపీని ఆమె హెచ్చరించారు. కాగా, తమ సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతవర్గానికి చెందిన నాయకుడైనా... ఆయా వర్గాలను ఒప్పించి బీసీ హక్కులను కాపాడేందుకు చర్యలు తీసుకున్నట్టు వివరించారు. ఈ దేశంలో దళితులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలోని కూడా తాము ముస్లింలకు రిజర్వేషన్ ఇచ్చామని గుర్తు చేశారు. ఇప్పుడు బీసీలకు రిజర్వేషన్లు ఇస్తున్నది కూడా మేమే అని మంత్రి సురేఖ వివరించారు. సమాజంలో వెనకబడిన వర్గాలు, నిమ్నవర్గాలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని చెప్పారు. నిన్న(గురువారం) దేశ రాజధాని ఢిల్లీకి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, బీసీ మంత్రులతో పాటు నిపుణుల కమిటీ ఖర్గే ,రాహుల్ గాంధీలతో భేటీ జరిగిందని గుర్తు చేశారు. ఈ భేటీలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనపై కాంగ్రెస్ అగ్రనాయకత్వం పూర్తి సంతృప్తిని వ్యక్తం చేసినట్టు వివరించారు. ఇక, బీఆర్ఎస్ బీసీ కులగణనలో అసలే పాల్గొనలేదని వారికి బీసీలపై ప్రేమ ఉండే అవకాశం లేదని మంత్రి విమర్శించారు. ఇప్పటికైనా బీసీలపై బీజేపీ, బీఆర్ఎస్ ద్వంద వైఖరి వీడాలని సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని ఆ రెండు పార్టీల నేతలకు సూచించారు.

## టిపిసిసి ఉపాధ్యక్షులు నమేండ్ల శ్రీనివాస్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ జక్కుల రవీందర్

కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ టిపిసిసి కార్యదర్శి సయ్యద్ రజాలి




**కాజీపేట్ జూలై 25 నమస్తే హైదరాబాద్**హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన దళిత బిడ్డ నమిండ్ల శ్రీనివాస్ కి టీపీసీసీ ఉపాధ్యక్షులు నియమతులు అయినా సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహకరించి నా 62 డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ రజాలి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

## పెన్షన్ల పెంపు సాధనకై నిర్వహించే భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి రావాలి



**ధర్మసాగర్(నమస్తే హైదరాబాద్):** ధర్మసాగర్ మండలం సాయి పేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేశారు వికలాంగుల వృద్ధుల వితంతువుల చేయూత పింఛన్ దారుల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల హనుమకొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ బండారి సురేందర్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు వృద్ధులకు వితంతువుల ఒంటరి మహిళల నేత బీడీ కార్మికుల చేయూత పెన్షన్ లు ఆసరా పెన్షన్ 2000 నుండి 6000 వరకు వెంటనే పెంచాలని డిమాండు చేశారు పెన్షన్ సాధన కోసం ఆగస్టు 13న తేదీన హైదరాబాదులో లక్షలాది మందితో నిర్ణయించే భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులు ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారు కావున వికలాంగులు చేయూత పించన్దారులందరూ ప్రతి గ్రామం నుండి 100 మందికి తగ్గకుండా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మసాగర్ మండలం ఇన్చార్జి గంగారపు శ్రీనివాస్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ సాయి పేట గ్రామ కమిటీ బాధ్యులు సింగారపు పవన్ గంగారపు రాజు గంగారపు కుమారు గంగారపు చేరాలు సోంపల్లి సూరిబాబు సింగారపు పోశయ్య సోంపల్లి రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచన..

తెలంగాణపై వరుణుడు దండెత్తాడు. వర్షాల తాకిడి అన్ని జిల్లాల్లోనూ కనిపిస్తుండగా.. పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, అరేబియా సముద్రం నుంచి దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో శుక్రవారం, శనివారాల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే గురువారం రోజంతా హైదరాబాద్ సహా చాలా ప్రాంతాల్లో ముసురు వాతావరణం నెలకొని వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతూ.. జన జీవనాన్ని తీవ్రంగా అస్తవ్యస్తం చేస్తున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా 836 ప్రాంతాల్లో వర్షాలు నమోదయ్యాయి. అత్యధిక వర్షపాతం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాలలో 6.5 సెంటీమీటర్లుగా నమోదు కాగా, అదే జిల్లాలోని సిర్పూర్(%ు%) మండలం లోనవెల్లిలో 5.7 సెంటీమీటర్లు, బెజ్జూరులో 5.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే పెంచికులపేట మండలం యెల్కపల్లిలో 3 సెంటీమీటర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 2.6 సెం.మీ. వర్షం పడింది. మరోవైపు ములుగు, భద్రాద్రి జిల్లాల్లో కిన్నెరసాని, ముర్రేడు, తాలిపేరు, జిల్లేరు వాగులు ఉధ్ధృతంగా ప్రవహిస్తున్నాయి. భూపాలపల్లి, ఖమ్మం జిల్లాల్లో పలు లోతట్టు వంతెనలు మునిగిపోయాయి. ఖమ్మం జిల్లా చిన్నమండవకు చెందిన పశువుల కాపరులు మున్నేరులో పెరిగిన వరద నీటిలో ఓ లంకలో చిక్కుకుపోయారు. వారిని ఖమ్మం ఎన్డీఆర్ఎఫ్, పోలీసులు పడవల సాయంతో రక్షించారు.వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం శుక్రవారం కామారెడ్డి, మెదక్, జనగామ, హనుమకొండ, వరంగల్, ఖమ్మం, భద్రాద్రి, ములుగు, భూపాలపల్లి, నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. శనివారం అన్ని జిల్లాల్లో వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఆదివారం నాడు మళ్లీ పలు జిల్లాల్లో వర్షం పడే అవకాశం ఉండగా, సోమవారం హైదరాబాద్‌తో పాటు మిగిలిన పలు జిల్లాల్లో వర్షాల తీవ్రత కొనసాగనుంది.

అధికారులను అప్రమత్తం చేసిన సీఎం..రాష్ట్రవ్యాప్తంగా వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న సీఎం, గురువారం సీఎంవో అధికారులతో మాట్లాడి జిల్లా కలెక్టర్లు సహా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చెరువులు, కుంటలు నిండిపోయే స్థితిలో ఉండడంతో ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

# 3.40 లక్షల తోR&B అతిథిగృహం ప్రారంభోత్సవం .





**నమస్తే హైదరాబాద్ :** సత్తెనపల్లి పట్టణ లో 75 లక్షలతో ఆధునికీకరణ చేసిన ఉప ఖజానా కార్యాలయం మరియు మూడు కోట్ల 45 లక్షలతో ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రారంభించిన రోడ్లు భవనాలు మరియు పెట్టుబడుల మౌలిక సదుపాయాల శాఖ మంత్రి వర్యులు శ్రీ బిసి జనార్దన్ రెడ్డి గారు మరియు మాజీ మంత్రి వర్యులు శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు

3.40 లక్షల తో%=ఒదీ% అతిథిగృహం ప్రారంభోత్సవం .

గతంలో నేరస్తుల అడ్డాగా మారిన సత్తెనపల్లి %=ఒదీ% అతిథిగృహం..

తెలుగుదేశం పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం ..

గుంతలు లేని రాష్ట్రం గా మారుస్తాం..

జగన్ పాలనలో అభివృద్ధి శూన్యం ..

రాష్ట్రంలో 2వేల కోట్లతో రోడ్ల మరమ్మతులు కు శ్రీకారం..

కొండమోడు%ఒ%పేరేచర్ల జాతీయ రహదారి పనులు ప్రారంభం..

రాష్ట్రాన్ని నాశనం చేసి ,అప్పల పాలు చేశాడు జగన్ రెడ్డి ..

వైసీపీ పాలనలో కల్తీ మధ్యం ఏరులైపారింది ..

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాము ..

వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారు ..

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం ..

వైసీపీ పాలనలో రాష్ట్రం నాశనం ..

రౌడీలను ,గంజాయి బ్యాచ్ ల ను పలకరింపు న కు రోడ్డు మీదకు వచ్చిన జగన్ రెడ్డి

గ్రామాల్లో కులాలను రెచ్చకొడుతున్నారు.

వైసీపీ నాయకులు రప్ప రప్ప అంటూ కవ్వింపు చర్యలు పాల్పడుతున్నారు ..

వైసీపీ పార్టీ ని ప్రజలు తిరస్కరించారు ..

రాష్ట్రం అభివృద్ధి ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితోనే సాధ్యం ..

వైసీపీ హయాంలో పోలవరం పక్కన పెట్టారు ..

ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్నా రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అవమాన పరిచే విధంగా కవర్ కప్పి అవమాన పరుస్తున్న కాంగ్రెస్ శ్రేణులు....



**నమస్తే హైదరాబాద్ :** కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఒక మూలకు పడేసి నల్ల కవర్ కప్పి అవమాన పరుస్తున్న కొందరు కాంగ్రెస్ నాయకులు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తుంది. మరి రాజీవ్ గాంధీ విగ్రహానికి ఉన్న కవర్ను తొలగించి. ఒక మంచి స్థలం ఏర్పాటు చేసి అక్కడ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అని వ్యవసాయ మార్కెట్ కు వచ్చే పలువురు అంటున్నారు. దేశ చరిత్రలోనే కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అలాంటి పార్టీ నాయకులు అధ్యక్షులు అయినటువంటి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఇలా ఒక సైడ్ పెట్టడం చాలా అవమానకరమని కొందరు వాపోతున్నారు. ఏదేమైనా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది మరి ఎందుకు ఇలా మహానుభావులను పక్కన పెట్టడం అది కూడా స్వయాన ముఖ్యమంత్రి గ్రామానికి సమీపంలో ఉన్న కల్వకుర్తిలో ఇలా వ్యవసాయ మార్కెట్లో మహనీయులను పక్కన పెట్టడం మర్యాద కాదని వెంటనే స్పందించి వెంటనే ఒక ప్రదేశం నిర్ణయించి అక్కడ అమర్చాలని కల్వకుర్తి వాసులు అంటున్నారు. ఇది ఇలా ఉండగానే శ్రీశైలం ఎక్స్ రోడ్ వంగూరు కు వెళ్లే దారిలో అంబేద్కర్ గారి విగ్రహం జ్యోతిబాపూలే విగ్రహం వంటి మహనీయుల విగ్రహాలు రోడ్డు పక్కన పొదల్లో పెట్టడం ఎంతవరకు సమంజసం అని శ్రీశైలం వెళ్లే వాహనదారులు వాపోతున్నారు. అది కూడా ఒక సీఎం ఉన్నటువంటి కొండారెడ్డిపల్లి. కల్వకుర్తి శ్రీశైలం ఎక్స్ రోడ్ లో ఇలా మహనీయులను రోడ్లకు ఇరుకు పొదల్లో పెట్టడం వారు చేసిన మంచిని మర్చిపోవడం సమంజసం కాదు అని సిటిజన్స్ అంటున్నారు. మరి ప్రస్తుతం ఇటు రాజీవ్ గాంధీ విగ్రహం. అటు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం

జ్యోతిబాపూలే విగ్రహం వంటి వాటిని మంచి చౌరస్తాలో అమర్చి వారికి మర్యాద ఇచ్చి విగ్రహాలను గౌరవించవలసిందిగా స్థానికులు కోరుకుంటున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రస్తుతం అధికారంలో ఉంది కాబట్టి వీటిని వెంటనే. మంచి ప్రదేశంలో పెట్టవలసిందిగా కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేను కోరుతున్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని వెంకటరత్నం బాబు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో మరో రెండు రోజులపాటు వర్షాలు కురుస్తున్న దృష్ట్యా నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. మట్టి మిద్దెలు కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మరియు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,చెరువు పరివాహక ప్రాంతంలో నీటిలోకి ఎవరు వెళ్లొద్దు, పశువుల సైతం నీటిలోకి తీసుకెళ్లకుండా జాగ్రత్త వహించాలి , విద్యుత్ స్తంభాలకు ట్రాన్స్ఫార్మర్లకు షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు వాటి దగ్గరకు వెళ్లొద్దని సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## చిలుకూరు జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్లాస్టిక్, జీవరాసుల పై అవగాహన సదస్సు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలో చిలుకూరు జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో ప్లాస్టిక్ జీవరాశులపై వాటి ప్రభావం అనేటువంటి అంశంపై పిల్లలకు డిబేట్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త శ్రీ కొల్లు లక్ష్మణరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమం సమన్వయకర్త కైలాస వెంకటేశ్వర్లు, సహ ఉపాధ్యాయులు రాజారాం, కోదండరామయ్య, టీచర్స్ అంకిరెడ్డి, సత్యనారాయణ గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు.



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ బీసీ ,ఎస్సీ ,ఎస్టీ రైట్స్ తోనే తెలంగాణ అణగారిన వర్గాలకు అధికారాన్ని అధిస్తామని రాష్ట్ర నాయకులు బరిగల దుర్గప్రసాద్ మహారాజ్ అన్నారు.నల్గొండ జిల్లా ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ ,ఎస్సీ ,ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేఏసీ ఆవిర్భావ సదస్సును 27 ఆదివారం పి ఆర్ టి యు భవన్ లో నిర్వహించినట్లు తెలియజే శారు. బీసీ ,ఎస్సీ ,ఎస్టీ ల రాజ్యాధికార సాధన ఆవిర్భావ సదస్సు కు ముఖ్యఅతిథిగా విశారదన్ మహారాజ్ ముఖ్య వక్తగా టీ చిరంజీవులు రిటైర్డ్ హాజరవుతున్నట్లుగా పేర్కొన్నారు. వర్గాలకు రాజ్యాధికారం అందన%శీ%త దూరంగా ఉందన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో 27న జరిగే ఈ సదస్సుకు పెద్ద ఎత్తున బీసీ ,ఎస్సీ ,ఎస్టీలు అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు బోగోజు మహేశ్వర చారి ,కళ్యాణ్ గౌడ్ , రాచమల్ల కృష్ణ యాదవ్, తలారి రాంబాబు, శంకర్, వినోద్,,లింగాయన్ ,జగన్,రవి, వంశి,సైదులు, సైదన్ గర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పోటీ పరీక్షలకు సన్నదమయ్యే నిరుద్యోగులు విన్నర్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి.

### నల్లగొండ డి.ఎస్.పి, కె. శివరాం రెడ్డి.



**నమస్తే హైదరాబాద్ :** వివిధ పోటీ పరీక్షలకు సన్నద మయ్యే నిరుద్యోగ అభ్యర్థులు విన్నర్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ డి.ఎస్.పి, కె. శివరాం రెడ్డి కోరారు. శుక్రవారం నల్గొండ పట్టణంలోని ఎల్పిటి మార్కెట్లో నూతనంగా ఏర్పాటు చేసిన విన్నర్ లైబ్రరీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లగొండ డిఎస్పీకే శివరాం రెడ్డి మాట్లాడుతూ నిశ్శబ్దమైన ప్రశాంతమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో విన్నర్ లైబ్రరీని నిర్వాహకులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.. ప్రతి నిరుద్యోగ అభ్యర్థి వివిధ సమస్యలను పరిష్కరించే దిశగా మరిచిపోయే వాతావరణంలో ఒక సర్వస్థితి దేవాలయంలో గా ఈ విన్నర్ లైబ్రరీ ఉపయోగపడుతుందన్నారు.

విన్నర్ లైబ్రరీ నిర్వాహకులు బొడ్డుపల్లి లింగయ్య మాట్లాడుతూ నిరుద్యోగ అభ్యర్థులు ఆహ్లాదకరమైన ప్రశాంతమైన వాతావరణంతో ఎయిర్ కండిషన్లో 35 మందికి వేరు వేరుగా క్యాబిన్లతో సకల సౌకర్యాలతో ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 5 గంటల నుండి రాత్రి 10:30 వరకు ఈ విన్నర్ లైబ్రరీ వినియోగంలో ఉంటుందన్నారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నదమయ్యే నిరుద్యోగ అభ్యర్థులు నెలకు ?1000 చెల్లించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల సురేష్, అశోక్, ఆంజనేయులు ,ఇస్లాం, గిరి ,రమేష్, వెంకటనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వే పకడ్బందీగా నిర్వహించాం - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**నమస్తే హైదరాబాద్ :** అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో కులగణన ప్రక్రియ ప్రారంభం ప్రణాళికాబద్ధంగా 94 వేల మంది ఎన్యూమరేటర్లతో సర్వే.స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు బిల్లులకు అసెంబ్లీలో ఆమోదం.రాష్ట్రంలో కులగణన న్యాయ సమీక్షకు కట్టుబడి ఉన్నాం. మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటి పారుదల మరియు పౌరసరఫరాల మంత్రి.

# ముందస్తు చర్యలు చేపట్టాలి

రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి శ్రీధర్, కమిషనర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారంవీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కల్కెటర్లు, గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు, మిషన్ భగరీథ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకంఉండా తక్షణమే ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు, మురుగు కాలువ శుభ్రత, రహదారులపై మురికి నీరు నిలువల తొలగింపు, దోమల వృద్ధిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. తెగిన రహదారులు, రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి శ్రీధర్, కమిషనర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారంవీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కల్కెటర్లు,కల్వర్టులకు వెంటనే మరమ్మతులు చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని చెప్పారు. రాబోయే రెండు నెలలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల్ నుంచి కలెక్టర్ వెంకటేష్ దోత్రే జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, పంచాయతీ అదికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చింతలమానేపల్లి మండలంలో రహదారులు తెగిపోగా రూ.20 లక్షల వ్యయంతో సత్వరమే మరమ్మతులు చేపడుతున్నామని అన్నారు. ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ నీరు అందిస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో పారిశు?ధ్య పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, పంచాయతీ రాజ్ ఈఈ కృష్ణ, మిషన్ భగీరథ ఈఈ సిద్ధిఖి తదితరులు పాల్గొన్నారు.

# గుడిబండ గ్రామంలో ఉద్రిక్తత



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.
మాజీ ఎంపీపీ కవితా రెడ్డి తమ స్థలాలను ఆక్రమించిందని గ్రామస్తులు ఆందోళనకు దిగారు.
కోర్టు స్టే ఆర్డర్ ను కూడా మాజీ ఎంపీపీ లెక్క చేయడం లేదని ఆరోపిస్తున్నారు.
ఆగ్రహంతో ఆందోళన కారులు కవిత ఇంటి గేటు తాళాలు పగలగొట్టారు.
ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివాదం సద్దుమణిగించే%శీ%దుకు యత్నించారు.
దాంతో ఆందోళనకారులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.
తమ ఆక్రమించిన స్థలాలను ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన ఉధృతం చేస్తున్నారు.
కాగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎంపీపీ కవిత షాడో ఎమ్మెల్యేగా వ్యవహరించారనే ఆరోపణలున్నాయి.
అప్పట్లో అధికారాన్ని అడ్డం పెట్టుకుని భూ కబ్జాలకు పాల్పడిందని కవితపై విమర్శలు వచ్చాయి.
తాజాగా కవిత వ్యవహారం గ్రామంలో ఉద్రిక్తతకు దారితీసింది.

# రఘు కి ఘన సన్మానం



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ విద్యుత్ నియంత్ర మండలి కమిషన్ సభ్యులు కే రఘు కి హైదరాబాదులోని విద్యుత్ భవన్ వారి కార్యాలయంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి మరియు ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కేశవులు మాట్లాడారు తెలంగాణ విద్యుత్ వినియోగదారులకునాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రైతులకు, పరిశ్రమలకు, ఇతరత కార్యక్రమాలకు నిరంతరాయంగా ఆటంకాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. విద్యుత్ మండల సభ్యుడిగా రఘును నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి బ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ జనరల్ మరియు విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ పి ధర్మరాజు, సంస్థ అధికార ప్రతినిధి శివాజీ గౌడ్, మేకల శ్రీహరి, మెట్టు మధు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ -బిషప్ జయ ప్రకాష్

**నమస్తే హైదరాబాద్ :**. సత్తనపల్లి నియోజకవర్గం. నూతన కమిటీ. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్ జయప్రకాష్ గంజికుంట వారి ఆధ్వర్యంలో. జిల్లా గౌరవ సలహాదారులు రెవ. బత్తుల ఆండ్రూస్ ( సంఘ కాపరి ) బేతేలు విక్టరీ చర్చిలో. జిల్లా వైస్ ప్రెసిడెంట్. రెవ.ఎ. యెహోషువ.అండ్.జనరల్ సెక్రెటరీ.రెవ. జి.ప్రకాష్. వీరి నేతృత్వములో. జిల్లా ట్రెజరర్. రెవ. బిషప్. ఎ. సువర్ణ రాజు అండ్. జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. %డ%.రాజుపాలెం మండల ప్రెసిడెంట్. రెవ. కె. మోజెస్ వీరి అధ్యక్షతలో. నూతన కమిటీ ఏర్పాటు ఘనముగా జరిగినది. ఈ కార్యక్రమంలో సేవకులకు. దేవుని వాక్యాన్ని దైవజనులు.బి. ఆంద్రూస్ ఆత్మాభిషేకముతో.బోధించారు. రెవ. గుర్రం విజయ్ కుమార్ రెవ. బిషప్ పేరం సుందరరా వు. రెవ. డా! ఆదూరి. మాణిక్యరావు. రెవ. కె. కిరణ్ కుమార్. జయరాజ్.రెవ. బి. పీటర్.గ్రీటింగ్స్ తెలియజేశారు. ఎన్నిక చేయబడిన కమిటీ. సత్తనపల్లి నియోజకవర్గ ప్రెసిడెంట్. రెవ. కోలా నెహెమ్యా. వైస్ ప్రెసిడెంట్. రెవ.( కొత్తూరు) ధనరాజు. టౌన్.ఆనర్ బుల్ ప్రెసిడెంట్. రెవ.( లూథరన్ చర్చి) స్వరూప్ కుమార్. టౌన్ ప్రెసిడెంట్. రెవ. బిషప్. కంతేటి రమేష్. వైస్ ప్రెసిడెంట్. రెవ. ( మరనాత చర్చి).బి.భాస్కర రావు. చీఫ్ అడ్వైజర్. రెవ. పౌలాస్. అడ్వైజర్. రెవ.బి. ఎమ్. పాల్. జనరల్ సెక్రటరీ.రెవ.వై. ప్రేమ సాగర్. జాయింట్ సెక్రెటరీ. సిహెచ్. యరోన్ పాల్. రూరల్ కమిటీ. ప్రెసిడెంట్. రెవ. ( బ్రిగబండ )ఎమ్. పాల్. వైస్ ప్రెసిడెంట్. రెవ.టి. దేవ సహాయం. కోఆర్డినేటర్. గోళ్ళ సంగీతరావు. యూత్ గాస్పల్ ప్రెసిడెంట్. వి. అహరోను. డైరెక్టర్. బి. సాల్మన్ రాజ్. ఏకగ్రీవంగా ఎన్నిక చేయబడ్డారు. మరియు. జిల్లాలోని. పి. డి. పి. యఫ్.నియోజకవర్గాల ప్రెసిడెంట్లు మండలాల ప్రెసిడెంట్లు. దైవజనులు విస్తృతంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిషప్ జయ ప్రకాష్ సేవకులను ఉద్దేశించి జిల్లాలోని సేవకులందరూ ఐక్యతగా పనిచేయాలి అందరిని కలుపుకోవాలని ఈ ఫెలోషిప్ ద్వారా పరిచర్య అభివృద్ధి చేసుకోవాలని ఎంతోమంది దైవజనులకు సహకారంగా ఉండాలని నిరంతరం నమ్మకంగా పనిచేయాలని కోరారు . మరియు.పెద్దలను గౌరవించి సన్మానించారు.

# నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూలును సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానించాలి

## -ఒంగోలు ఎంపీమాగుంట శ్రీనివాసిలురెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ని ఆయన కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి కలసి ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలోన కొప్పోలు రోడ్డులోని నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూలును డిల్లీలోని సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేయవలసినదిగా లేఖద్వారా కోరారు. తమ నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూలును సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేయడానికి కావలసిన అన్ని సదుపాయాలు ప్రకాశం జిల్లా మొత్తంలో తమ స్కూలుకే ఉన్నవని, తమ విద్యార్థుల ఉపయోగార్థం రక్షణ శాఖ ఆద్వర్యంలోని సైనిక్ స్కూలు సొసైటీలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం క్రింద తమ స్కూలును 2026-27 సంవత్సరానికి సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేయవలసినదిగా సదరు స్కూలు చైర్మన్, డా. కె. మురళీధర్ రెడ్డి కోరినదానిపై, మాగుంట శ్రీనివాసులు రెడ్డి రాజ్ నాథ్ సింగ్ ని కలసి సదరు స్కూలుకు అన్ని అర్హతలు ఉన్నవని తెలిపి, సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేసినయదల, ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులకు నావీ ఆర్మీలో ఉద్యోగాలలో ప్రాధాన్యత ఉండునని, కనుక అనుసంధానం చేయవలసినదిగా లిఖిత పూర్వకంగా కోరారు.కేంద్ర మంత్రిసానుకూలంగా స్పందించి సదరు స్కూలును



సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేయుటకు చర్యలు తీసుకుంటానని మాగుంట శ్రీనివాసులురెడ్డికి తెలియజేశారు.






**నమస్తే హైదరాబాద్ :** 100 సంవత్సరాల ప్రయాణంలో సిపిఐ ఎన్నో పోరాట విజయాలు సాధించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య అన్నారు. సిపిఐ కందుకూరు నియోజకవర్గ నాలుగవ మహాసభ శుక్రవారం కందుకూరులో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అధికారం కోసం వెంపర్లాడకుండా ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల పక్షాన నిలబడేది కమ్యూనిస్టు పార్టీలేనని వెంకయ్య తెలిపారు. కమ్యూనిజానికి కాలం చెల్లిందని కారుకూతలు కూసే ఊహనా నాయకులు ప్రజలను వంచించటమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన అన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసే చరిత్ర ఒక్క సీపీఐ కి మాత్రమే ఉందని చెప్పారు. కులాలు మతాల మధ్య చిచ్చు పెడుతూ కొన్ని పార్టీలు దిగజారుడు రాజకీయం చేస్తున్నాయని అన్నారు. ముందెన్నడూ లేని విధంగా ప్రధానమంత్రి మోడీ దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారని అన్నారు. 11 సంవత్సరాల పాలనలో 110 లక్షల కోట్ల అప్పు చేసిన అప్పుల వీరుడుగా గణతికెక్కారని ఆయన అన్నారు. కార్పొరేట్ సంస్థలకు ఆయన ఏజెంట్ గిరి చేస్తున్నారని అన్నారు. అతని కంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్న రీతిలో రాష్ట్రంలో కూటమిపాలన ఉందని విమర్శించారు. బాబు ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ జగన్ పాలన బాబు పాలన రెండు ఒకే తానులో ముక్కలేనన్నారు. ప్రజా వ్యతిరేక పాలనలో ఇద్దరు ఘనులేనన్నారు. బాబు నిరుద్యోగ భృతి ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించిన బాబు లోకేష్ ఈనాడు ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. రామాయపట్నం పోర్టు సాధన సోమశిల ఉత్తర కాలువ నిర్మాణం సిపిఐ పోరాట ఫలితమేనని అంకయ్య అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య మాట్లాడుతూ పి4 పథకంతో బాబు ఏపీ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంపై జగన్ కి నమ్మకం లేదని అన్నారు. కరేడు భూములు 8500 ఎకరాలు ఇండోసోల్ కంపెనీకి ఇవ్వడం ప్రభుత్వ ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కరేడు భూములు ఇచ్చేందుకు రైతులు అంగీకరించడం లేదంటూ గ్రామసభలో ఏకగ్రీవంగా తెగేసి చెప్పిన తీర్మానం అమలు చేయాలని మహాసభ డిమాండ్ చేసింది. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ కార్మికులకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభలో తీర్మానం చేశారు. సభ ప్రారంభంలో సిపిఐ సీనియర్ నాయకులు డి ఆదినారాయణ జండా ఎగరవేశారు. సభ ప్రారంభంలో మృతవీరులకు సంతాపం తెలిపారు. సభకి అధ్యక్ష వర్గంగా పి బాలకోటయ్య వై ఆనందమోహన్ బొజ్జ చంద్రమోహన్ లు వ్యవహరించారు. సభలో ఎస్టియు రాష్ట్ర మాజీ నాయకులు ఆదినారాయణ కావలి నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి నాగరాజు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కాకుమాను రవణమ్మ మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్సులు మెండ శైలజ ఓలేటి కల్పన ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు సిహెచ్ దుర్గాప్రసాద్ దాసరి వెంకట్రావు సిపిఐ నాయకులు షేక్ హుస్సేన్ ఎన్ నరసయ్య ఎన్ రామారావు ఎఐటియుసి అధ్యక్షులు కే మురళి పి కోటేశ్వరరావు ఎం లక్ష్మీనారాయణ బి బాల బ్రహ్మాచారి ఉప్పుటూరి మాధవరావు కే రామూర్తి తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు సిపిఐ కార్యాలయం నుండి పామూరు బస్టాండ్ మహాసభ ప్రాంగణం వరకు డప్పులతో ప్రదర్శన జరిగింది.

# మద్యం తాగి వాహనం నడిపేవారు తస్మాత్ జాగ్రత్త

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైలు శిక్ష
## పలువురికి జరిమనా కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

**నమస్తే హైదరాబాద్ :** మద్యం సేవించి వాహనాలు నడిపితే కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు గురువారం రాత్రి కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు..ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ నలుగురు పట్టుబడినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. పట్టుబడిన వారిని శుక్రవారం కోర్టులో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ ముందు హాజరపరచగా ఒకరికి ఒక్క రోజు జైలు శిక్ష రూ.2000 జరిమానా, అదేవిధంగా మద్యం సేవించిన మరో ముగ్గురికి రూ.6000/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తెలిపారు..మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులోహాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# కాబోయే తల్లులకు సూపర్ గుడ్‌న్యూస్.. బిగ్ అప్‌డేట్ ఇదిగో.



ఆంధ్రప్రదేశ్‌లో జనాభా పెంపు ఇప్పుడు ప్రభుత్వమే లక్ష్యంగా పెట్టుకుంది. పిల్లలు ఎందుకు కనలేరన్న చర్చలు ఏపీ రాజధానిలో మొదలయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటల్లో చెప్పాలంటే %-% "ఇంకా ఎక్కువ మంది పిల్లలు కనేవాళ్లే నిజమైన దేశభక్తులు." ఆ మాటలకి ఇప్పుడు సర్కారు దారులు వేసే ప్రయత్నం చేస్తోంది. ఇప్పటి నుంచి ముగ్గురు లేదా అంతకన్నా ఎక్కువ మంది పిల్లలు కనేవారికి పలు రకాల ప్రయోజనాలు ఇవ్వాలనే పాలసీని రాష్ట్రం సిద్ధం చేస్తోంది. మొదటిగా %-% మూడో బిడ్డ పుట్టిన తల్లికి నగదు ప్రోత్సాహం ఇవ్వాలని చూస్తున్నారు. నాలుగో బిడ్డ పుడితే కూడా ఆస్తి పన్ను మినహాయింపు లాంటి అనేక ప్రోత్సాహకాలను కొనసాగించాలనేది యోచన.కొంతమందికి పిల్లలు పుట్టడంలో సమస్యలు ఉంటాయి. అలాంటి కుటుంబాల కోసం ప్రభుత్వమే ముందుకొస్తోంది. పిల్లలు పుట్టేలా చేసే ఐవీఎఫ్ చికిత్స చాలా ఖరీదైనది. ఒక్కసారి చికిత్సకు దాదాపు తొంభై వేల రూపాయలు ఖర్చవుతుంది. ఈ ఖర్చులో కనీసం కొంత భాగాన్ని ప్రభుత్వమే భరించాలన్నది ముసాయిదాలో ఉంది. ఇది ఎంతోమందికి ఉపయోగపడే నిర్ణయం. పిల్లల్ని చూసుకునే బాధ్యత తల్లిదండ్రులదే. కానీ ఉద్యోగం చేస్తున్న తల్లులైతే పరిస్థితి మరింత కష్టంగా మారుతుంది. అందుకే వారికి 'వర్క్ ఫ్రమ్ హోం' సౌకర్యం ఇవ్వాలని, మాతృత్వ సెలవును ఆరు నెలల నుంచి ఏడాదికి పెంచాలని ప్రభుత్వం చూస్తోంది. ప్రైవేట్ ఉద్యోగాల్లో ఉన్నవాళ్లకూ ఇదే వర్తించాలన్నదే లక్ష్యం. పిల్లల సంరక్షణకు 'క్రెచ్‌లు' %-% ఉద్యోగమే అవకాశంగా..ఉద్యోగం చేస్తూ పిల్లల్ని చూసుకోవడం చాలామందికి కష్టంగా మారుతోంది. అందుకే ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, ప్రైవేట్ సంస్థల్లోనూ పిల్లల సంరక్షణ కోసం చిన్న చిన్న కేంద్రాలు అంటే క్రెచ్‌లు ఏర్పాటు చేయాలన్న యోచన ఉంది. వాటిలో పనిచేసేవారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చూస్తోంది. ఇప్పుడు ప్రతి కుటుంబం ఒకరు లేదా ఇద్దరితోనే ఆగిపోతోంది. అంతకంటే ఎక్కువమంది పిల్లలు కనడమే కాదు, ఆలోచించడం లేదు. అందుకే రాష్ట్రంలో జనాభా పెరగడం కాదు, తగ్గిపోతున్నది. జనాభా పెరగకపోతే కొన్నేళ్లలో వృద్ధులే ఎక్కువైపోతారు. పని చేసే వయస్సున్న వారు తక్కువవుతారు. అప్పటికి ముందు ఆ సమస్యను ఎదుర్కోవాలనే ఉద్దేశంతోనే ఈ పాలసీ.
పిల్లలే భవిష్యత్తు %-% ప్రభుత్వం సంకల్పం..
పిల్లల సంఖ్య పెరిగేలా చేయడమే ఈ పాలసీ ఉద్దేశ్యం. మూడో బిడ్డకు తలొగ్గేలా కాకుండా, గౌరవంతో మద్దతిచ్చేలా పాలసీ ఉండాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ఆ మేరకు కుటుంబ పోషణకు అవసరమైన మద్దతు ఇచ్చే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం బలంగా చేస్తుంది. అందుకోసమే ఇప్పుడు జనాభా నిర్వహణ డ్రాఫ్ట్ పాలసీని తయారు చేస్తుంది. అందులో ఈ అంశాలన్నింటినీ ప్రస్తావిస్తోంది. పిల్లలు అధికమైతే చదివించడం ఎలా? వారిని పెంచడం ఎలా.? వారిని పోషించడం ఎలా? అన్నది ప్రధానంగా అనేకమంది తల్లులు వ్యక్తం చేస్తున్న ఆవేదన. దానికి సొల్యూషన్‌గా పాలసీలో పరిష్కారం మార్గాన్ని చూపనుంది ప్రభుత్వం. అదే సమయంలో వర్కింగ్ ఉమెన్‌కి కావచ్చు, మిగతా పనిచేసే మహిళలకి ఇవ్వాల్సిన ప్రోత్సాహకాల పట్ల కూడా నిశితంగా పాలసీలో పేర్కొంటుంది ప్రభుత్వం. కచ్చితంగా ప్రతి ఒక్కరూ ఆకర్షితులయ్యేలా, అర్థం చేసుకునేలా ఈ పాలసీ ఉండబోతుందన్నది ప్రభుత్వం చెప్తున్న మాట.

# సినిమా



## ఎంత పని చేశావ్ అన్న..!

## రవితేజ బ్లాక్ బస్టర్ మిస్ చేసుకున్న హీరో ఎవరో తెలుసా.?

మాస్ మహారాజ్ రవితేజ హీరోగా నటించిన సినిమాల్లో ఆల్ టైం సూపర్ హిట్ మూవీ ఏది అంటే చెప్పే సినిమాల్లో రాజా ది గ్రేట్ సినిమా ఒకటి. టాలీవుడ్ సక్సెస్ ఫుల్ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో రవితేజ అంధుడి పాత్రలో నటించాడు. ఈ సినిమా అద్భుతంగా నటించి మెప్పించారు. ఈ మూవీలో రవితేజ సరసన మెహరీన్ హీరోయిన్ గా నటించింది. అలాగే ప్రకాష్ రాజ్, రాధిక ముఖ్యపాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు నిర్మించాడు. సాయి కార్తీక్ సంగీతం అందించాడు. ఈ సినిమా తర్వాత రవితేజ  ఆ రేంజ్ హిట్ అందుకోలేకపోయారు. ఇదిలా ఉంటే రాజా ది గ్రేట్ సినిమాకు ముందుకుగా మరో హీరోను అనుకున్నాడట దర్శకుడు అనిల్.గతంలో ఓ ఇంటర్వ్యూలో అనిల్ రావిపూడి మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.. రాజా ది గ్రేట్ సినిమాకు రవితేజ కంటే ముందు మరో హీరోను అనుకున్నారట. ఆ హీరో ఎవరో కాదు టాలీవుడ్ యంగ్ హీరో రామ్ పోతినేని. దీని గురించి అనిల్ మాట్లాడుతూ.. రాజా ది గ్రేట్ సినిమాకు ముందుగా రామ్ ను హీరోగా అనుకున్నాం అని అన్నారు.రాజా ది గ్రేట్ ఫస్ట్ వర్షన్ కథ వేరు.. అదొక లవ్ స్టోరీ.. ఇప్పుడున్న సినిమాలో ఓ అమ్మాయిని కాపాడే బ్లైండ్ కుర్రాడి కథ. కానీ ముందుగా అనుకున్న దాంట్లో ఓ లవ్ స్టోరీ ఉంటుంది. ఓ చిన్న హిందీ సినిమాలా అనుకున్నాం. డార్జిలింగ్ లో స్టార్ అయ్యే ప్రేమ కథ అందులో కూడా హీరో బ్లైండ్. ఓ అమ్మాయితో లవ్ లో పడ్డ తర్వాత ఆ అమ్మాయికి ఏదో ప్రాబ్లెమ్ వస్తే అతను అది ఎలా సాల్వ్ చేశాడు అనేది కథ. కానీ కొన్ని టెక్నీకల్ ఇష్యుస్ వల్ల ఆ ప్రాజెక్ట్ ఆపేయాల్సి వచ్చింది. ప్రొడక్షన్ విషయంలో కన్ఫ్యూజన్ లో పడి అది సెట్ కాలేదు. అది సెట్ అయ్యేలోగా రామ్ హైపర్ సినిమా రిలీజ్ అయ్యింది. మళ్లీ వెంటనే కమర్షియల్ సినిమా చేయడానికి రామ్ ఆలోచించాడు అని చెప్పుకొచ్చారు అనిల్ రావిపూడి. కాగా రామ్ ప్రస్తుతం ఆంధ్రా కింగ్ తాలూకా అనే సినిమా చేస్తున్నాడు. అలాగే రవితేజ మాస్ జాతర అనే సినిమాలో నటిస్తున్నాడు.





## ఆరోగ్యం, రుచి కలబోసిన దివ్యాహారం..

## డయాబెటిస్ ఉన్నవారు స్వీట్ కార్న్ తినొచ్చా?

స్వీట్ కార్న్, పేరుకు తగ్గట్టే తియ్యగా, రుచిగా ఉంటుంది. అయితే ఇది కేవలం నాలుకకు రుచిని అందించే ఆహారం మాత్రమే కాదు, మన శరీరానికి ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే ఒక పోషకాల గని. ఇందులో మెగ్నీషియం, ఐరన్, కాపర్, జింక్ వంటి కీలక పోషకాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరంలోని అనేక జీవక్రియలు సజావుగా సాగేందుకు దోహదపడతాయి. స్వీట్ కార్న్ లో ఫైబర్ శాతం చాలా ఎక్కువ. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది.క్రమంగా, ఇది మీ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులోని శక్తివంతమైన పోషకాలు మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేసి, అనేక రకాల వ్యాధుల బారి నుండి శరీరాన్ని రక్షిస్తాయి. ఎముకల బలానికి, కిడ్నీల ఆరోగ్యానికి, మరియు గుండె సక్రమంగా పనిచేయడానికి స్వీట్ కార్న్ ఎంతగానో సహాయపడుతుంది. ముఖ్యంగా, బరువు పెరగాలని కోరుకునే వారికి స్వీట్ కార్న్ ఒక అద్భుతమైన ఎంపిక.

క్యాన్సర్లను  ఎదుర్కొనేలా..

ఒక కప్పు స్వీట్ కార్న్‌లో సుమారు 342 క్యాలరీలు ఉంటాయి. ఇది ఆరోగ్యకరమైన రీతిలో బరువు పెరగడానికి తోడ్పడుతుంది. స్వీట్ కార్న్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో, ముఖ్యంగా కోలన్ క్యాన్సర్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది క్యాన్సర్ నివారణకు ఒక సహజమైన మార్గంగా చెప్పవచ్చు.డయాబెటిస్  ఉన్నవారు..

డయాబెటిస్ ఉన్నవారు కూడా స్వీట్ కార్న్‌ను మితంగా తీసుకోవడం ద్వారా ప్రయోజనం పొందవచ్చు. ఇందులో ఉండే ఫైటోకెమికల్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. కాబట్టి, మీ రోజువారీ ఆహారంలో స్వీట్ కార్న్‌ను చేర్చుకోవడం ద్వారా మీరు మెరుగైన ఆరోగ్యాన్ని, వ్యాధుల నుండి రక్షణను పొందవచ్చు. ఇది కేవలం ఒక రుచికరమైన చిరుతిండి మాత్రమే కాదు, మీ ఆరోగ్యానికి ఓ పటిష్టమైన వరం.



## మీరు లిక్విడ్ డైట్ ఫాలో అవుతున్నారా..?

ఈ రోజుల్లో ఫిట్‌నెస్ పేరుతో సోషల్ మీడియాలో అనేక రకాల డైట్ ట్రెండ్‌లు వైరల్ అవుతున్నాయి. వాటిలో ఒకటి "లిక్విడ్ డైట్". ఇటీవల తమిళనాడులోని కన్యాకుమారిలో 17 ఏళ్ల యువకుడు ఈ డైట్‌ను పాలో అయి మరణించాడు. వైద్య సలహా లేకుండా ట్రెండింగ్ డైట్‌ను అనుసరించడం ఎంత ప్రమాదకరమూ అనేదానికి ఈ సంఘటన నిదర్శనంగా నిలుస్తుంది. లిక్విడ్ డైట్ యొక్క ఉద్దేశ్యం జ్యూస్‌లు, స్మూతీలు, సూప్‌లు, షేక్‌లు లేదా మెడికల్ సప్లిమెంట్‌లు వంటివి మాత్రమే తీసుకోవడం. సాధారణంగా ఈ డైట్‌ను శస్త్రచికిత్సకు ముందు లేదా కొన్ని ఆరోగ్య పరిస్థితులలో వైద్యుడి పర్యవేక్షణలో ఫాలో అవుతారు. కానీ సోషల్ మీడియాలో ఇది బరువు తగ్గడానికి బెస్ట్ పద్ధతిగా ప్రచారం జరుగుతోంది. దీంతో చాలా మంది దీనిని ఫాలో అవుతున్నారు.

లిక్విడ్ డైట్ ఎలా హాని చేస్తుంది..?

ఈ రకమైన డైట్ అందరు పాటించడానికి కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సోషల్ మీడియాలో వచ్చిన సమాచారం ఆధారంగా డైట్ తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. ముందుగా ఎవరికి వారు తమ శరీరం గురించి తెలుసుకోవాలి. శరీరానికి ఏది మంచిదో డాక్టర్ ద్వారా తెలుసుకుని దాన్ని మాత్రమే ఫాలో అవ్వాలని చెబుతున్నారు. లిక్విడ్ డైట్‌లో తగినంత మొత్తంలో ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వు, అవసరమైన విటమిన్లు, మినరల్స్ ఉండవని డాక్టర్లు అంటున్నారు. దీని కారణంగా శరీరానికి పూర్తి పోషకాహారం లభించదు. ప్రోటీన్ లేకపోవడం వల్ల కండరాలు  బలహీనపడటం ప్రారంభమవుతుంది.

ఈ ఆరోగ్య సమస్యల వచ్చే ఛాన్స్..

లిక్విడ్ డైట్ రోగనిరోధక శక్తిని కూడా ప్రభావితం చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. శరీరానికి అవసరమైన పోషకాలు లభించనప్పుడు, రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. ఇది మళ్లీ మళ్లీ అనారోగ్యానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్ల సమతుల్యత అవసరం. ద్రవ ఆహారం ఈ సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఇది హృదయ స్పందన రేటు, రక్తపోటు, నరాల పనితీరును ప్రభావితం చేస్తుంది. దీనితో పాటు, ఈ సమస్యలు కూడా సంభవించవచ్చు రక్తపోటుజి

ఎక్కువ కాలం ఈ ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తపోటు ప్రమాదకరమైన స్థాయికి పడిపోవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెర స్థాయిలు అస్థిరంగా మారవచ్చు.

హార్మోన్ల  అసమతుల్యత

యువతలో ఈ ఆహారం హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఇది శారీరక అభివృద్ధిపై చెడు  ప్రభావాన్ని  చూపుతుంది.

జీర్ణవ్యవస్థపై  ప్రభావం

ఘన ఆహారం నుండి లభించే ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. దీని లోపం మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలకు కారణమవుతుంది.

మానసిక అలసట %-% చిరాకు

శరీరంలో గ్లూకోజ్, పోషకాహారం లేకపోవడం మెదడు పనితీరును ప్రభావితం చేస్తుంది. ఇది ఏకాగ్రత లేకపోవడం, మానసిక స్థితి మార్పులు, చిరాకుకు దారితీస్తుంది.



## 4వ టెస్ట్‌లో గిల్ వ్యూహాలపై రవిశాస్త్రి ఫైర్.. వామ్మో ఇలా అనేశాడేంటి..

భారత క్రికెట్ దిగ్గజం, మాజీ కోచ్ రవిశాస్త్రి మరోసారి తన సూటి విమర్శలతో వార్తల్లో నిలిచారు. ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగో టెస్టు మ్యాచ్‌లో యువ బ్యాట్స్‌మెన్ శుభ్‌మన్ గిల్ అనుసరించిన వ్యూహాలపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, బ్యాటింగ్ సమయంలో గిల్ ప్రదర్శన, అతను తీసుకున్న నిర్ణయాలపై శాస్త్రి పలు ప్రశ్నలు లేవనెత్తినట్లు సమాచారం.

ఈ టెస్టు మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ తీరు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో, అతనిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే సందర్భంలో రవిశాస్త్రి మాట్లాడుతూ, "నువ్వు నీ ఆటను నమ్మాలి, నీ సామర్థ్యంపై నీకు పూర్తి విశ్వాసం ఉండాలి" అని గిల్‌కు కీలక సలహా ఇచ్చారు.

శాస్త్రి వ్యాఖ్యల ప్రకారం, గిల్ తన సహజమైన ఆటను ఆడకుండా, అనవసరమైన షాట్లకు ప్రయత్నించడం లేదా ఒత్తిడికి లోనై తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వంటివి జరిగాయని ఆయన అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించాలంటే కేవలం నైపుణ్యం మాత్రమే సరిపోదని, సరైన వ్యూహాలు, ఆటపై పూర్తి అవగాహన, ఆత్మవిశ్వాసం చాలా ముఖ్యమని శాస్త్రి నొక్కి చెప్పారు.

రవిశాస్త్రి తరచుగా యువ ఆటగాళ్లకు సలహాలు ఇస్తూ, వారిని ప్రోత్సహిస్తూ ఉంటారు. కానీ, కొన్నిసార్లు వారి ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేనప్పుడు, కఠినమైన విమర్శలు చేయడానికి కూడా వెనుకాడరు. ఈసారి శుభ్‌మన్ గిల్ విషయమై కూడా ఆయన అదే పంథాను అనుసరించినట్లు కనిపిస్తుంది.

'నమ్మకం'పై శాస్త్రి సలహా:

రవిశాస్త్రి గిల్ కు ఇచ్చిన సలహాలో 'నమ్మకం' అనే పదం చాలా కీలకమైనది. క్రికెట్‌లో ఆటగాళ్ళు తమపై తాము నమ్మకం కోల్పోతే, అది వారి ప్రదర్శనపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఒత్తిడిలో సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం, తడబడటం, అనవసరమైన తప్పులు చేయడం వంటివి జరుగుతాయి. అందువల్ల, శాస్త్రి గిల్ కు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని, తన ఆటను నమ్ముకోవాలని సూచించారు.

ఈ వ్యాఖ్యలు శుభ్‌మన్ గిల్‌కు ఒక హెచ్చరికగా, అలాగే ఒక పాఠంగా మారే అవకాశం ఉంది. రాబోయే మ్యాచ్‌లలో గిల్ తన ప్రదర్శనను మెరుగుపరుచుకొని, రవిశాస్త్రి సలహాలను పాటిస్తాడో లేదో వేచి చూడాలి. యువ ఆటగాడిగా గిల్ కు చాలా భవిష్యత్తు ఉంది, కానీ ఉన్నత స్థాయి క్రికెట్‌లో నిలదొక్కుకోవాలంటే, అతను ఇలాంటి సలహాలను స్వీకరించి, తన ఆటలో మెరుగుదల చూపించడం తప్పనిసరి.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..